ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

ఆదివారం, డిసెంబర్ 15, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



# ఎన్టీఆర్ యుగపురుషుడు

## భారతరత్న ఇచ్చే వరకు పోరాటం చేస్తాం

- ప్రజల కోసం శేషజీవితాన్ని అంకితం చేశారు
- పాలనలో ఎన్నో మార్పులు తెచ్చారు
- ఆయన స్ఫూర్తితో స్వర్ణాంధ్ర విజన్
- ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ సభలో చంద్రబాబు
- క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం పట్టుదలే ఆయనకు నివాళి: వెంకయ్య
- తారకరామం, సినీప్రస్థానం పుస్తకాల ఆవిష్కరణ

విజయవాడ: 'సినీ రంగాన్ని, రాజకీయ రంగాన్ని ఏలిన నిజమైన యుగపురుషుడు ఎన్టీఆర్. ఆయనకు భారతరత్న ఇచ్చి తీరాల్సిందే. అప్పటి వరకు పోరాటం సాగిస్తాం. ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటిస్తే ఆ గౌరవం తెలుగుజాతికే కాదు, దేశానికి దక్కుతుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శనివారం రాత్రి కృష్ణా జిల్లా పెనమలూరు మండలం పోరంకిలోని ప్రైవేటు రిసార్ట్స్‌లో ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ సభ నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్‌పై రూపొందించిన

2లో

## బహుముఖ ప్రతిభకు కేంద్రాలుగా

# గురుకులాలు!

## విద్యాశాఖను నేనే చూస్తున్నా.. గాడిన పెడతా

## రూ.21 వేల కోట్లు ఇచ్చాం.. మరింత పెంచుతాం

- విద్యార్థుల మృతిపై ఆత్మ పరిశీలన అవసరం
- పిల్లలతోనే భోజనశాల నిర్వహణ కమిటీలు
- చరిత్రలో లేనంతగా డైట్, కాస్మెటిక్ చార్జీల పెంపు
- చిలుకూరు సాంఘిక సంక్షేమ గురుకులంలో
- ఉమ్మడి ఆహార ప్రణాళిక ప్రారంభంలో సీఎం రేవంత్




రంగారెడ్డి: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలను బహుముఖ ప్రతిభకు కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థుల కోసం చేస్తున్న ఖర్చును భవిష్యత్తు తరాల నిర్మాణానికి పెడుతున్న పెట్టుబడిగా భావిస్తున్నామన్నారు. ఈ పెట్టుబడి తెలంగాణను బలోపేతం చేస్తుందని, అభివృద్ధి వైపు నడిపిస్తుందని, రాష్ట్ర ప్రతిష్ఠను నిలబెడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

2లో

# కుటుంబ పాలనలో రాజ్యాంగ దుర్వినియోగం



- నెహ్రూ నుంచి నాలుగో తరం వరకూ అదేతీరు
- ఎమర్జెన్సీతో ఇందిర హక్కులనూ ఉల్లంఘించారు
- కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగం రక్తం రుచి మరిగింది
- బీజేపీ తెచ్చిన సవరణలన్నీ మంచి కోసమే
- రాజ్యాంగంపై లోక్‌సభ చర్చలో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: దేశాన్ని 55 ఏళ్లు పాలించిన నెహ్రూ-గాంధీ కుటుంబమే రాజ్యాంగాన్ని అత్యధికంగా దుర్వినియోగం చేసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

మిగతా 2లో

## విద్యార్థుల గుండెల్లో

# ట్రంప్ 'బెల్స్'

## అమెరికాకు పరుగులు తీస్తున్న మన విద్యార్థులు

- వచ్చే నెల 20న అధ్యక్ష బాధ్యతలు స్వీకరించనున్న ట్రంప్
- ఇమిగ్రేషన్ నిబంధనలు కఠినతరం కావొచ్చనే ఆందోళన
- త్వరగా క్యాంపస్‌కు చేరుకోవాలంటూ అమెరికా వర్సిటీల నుంచి నోటీసులు
- విద్యార్థులు, పర్యాటకుల రద్దీతో భారీగా పెరిగిన విమాన చార్జీలు
- తప్పుడు సర్టిఫికెట్లు లేకుంటే ఆందోళన అవసరం లేదంటున్న నిపుణులు
- దొడ్డిదారుల్లో, తప్పుడు మార్గాల్లో అమెరికా వెళ్లొద్దని స్పష్టీకరణ



హైదరాబాద్: 'అమెరికా ఫస్ట్' అన్న అమెరికా కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నినాదం మన విద్యార్థులు, ఉద్యోగుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తోంది. ట్రంప్ అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో భారీ విజయం సాధించి జనవరి 20న బాధ్యతలు స్వీకరించనుండటం ఒకవైపు మోదాన్ని, మరోవైపు ఖేదాన్ని కలిగిస్తోంది. ప్రతిభావంతులైన నిపుణులకు అమెరికా రెడ్ కార్పెట్ పరుస్తుందని చెబుతూనే... విద్య, ఉద్యోగ అవకాశాల కోసం వచ్చే వారిపై ఆంక్షలు విధిస్తామని, ఇమిగ్రేషన్ నిబంధనలను కఠినతరం చేస్తామని ఎన్నికల సమయంలో ట్రంప్ ప్రకటించారు.

2లో

# ఫోన్ ట్యాపింగ్, లగచర్ల కేసుల్లోనూ కేటీఆర్‌కు నోటీసులు?

## ఒకదాని తర్వాత మరోదానికి ప్రణాళిక!

## ఫార్ములా-ఈపై వచ్చే వారమే కేసు?

## అల్లు అర్జున్ అరెస్టు అందరికీఓ ఝలక్



హైదరాబాద్: కేటీఆర్ పేరు వినవస్తున్న అన్ని కేసుల్లోనూ త్వరలో ఆయనపై చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఫార్ములా-ఈ రేసు కేసులో కేటీఆర్‌పై ముందుకు కదలడానికి ఏసీబీకి గవర్నర్ నుంచి ఆమోదం లభించడంతో ఆయన పాత్ర ఉందని చెబుతున్న ఇతర

2లో

# రైతుల 'ఢిల్లీ చలో' ఉద్రిక్తం

## శంభు సరిహద్దు దాటేందుకు అన్నదాతల యత్నం

## వారిపైకి జలఫిరంగులు..17 మందికి గాయాలు

శంభు:: కనీస మద్దతు ధర సహా 11 డిమాండ్లతో 101 మంది రైతులు హరియాణా-పంజాబ్ సరిహద్దు వద్ద చేపట్టిన ఢిల్లీ చలో కార్యక్రమాన్ని హరియాణా పోలీసులు మూడోసారి భగ్నం చేశారు. శంభు సరిహద్దు దాటేందుకు యత్నించిన రైతులపై పోలీసులు భాష్పవాయువు ప్రయోగించారు. జలఫిరంగులతో రైతులను చెల్లాచెదురు చేశారు.



# జనాలను మభ్యపెట్టేందుకే బాబు 'విజన్'

పేదవాడికి సాయం చేసేలా విజన్ ఉండాలి.. చంద్రబాబు ఒక్క రూపాయైనా సాయం చేశారా?

సంపద సృష్టి కొద్దిమందికే....అల్లు అర్జున్ అరెస్టు కక్షసాధింపులా ఉంది

మాజీమంత్రి, వైఎస్సార్‌సీపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు కురసాల కన్నబాబు

# కుటుంబ పాలనలో రాజ్యాంగ దుర్వినియోగం

(మొదటి పేజీ తరువాయి)

తొలి ప్రధాని నెహ్రూ స్వయంగా రాజ్యాంగ దుర్వినియోగానికి పాల్పడ్డారని, ఆయన బాటలోనే తనయ ఇందిరాగాంధీ నడిచిందని వ్యాఖ్యానించారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లయిన సందర్భంగా లోక్‌సభలో చర్చకు ప్రధాని మోదీ సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన సుదీర్ఘంగా రెండు గంటలు మాట్లాడారు. అంబేడ్కర్ నేతృత్వంలో రాజ్యాంగకర్తలు అద్భుత రాజ్యాంగాన్ని రచించారని, దాన్ని నెహ్రూ-గాంధీ కుటుంబం ఇష్టం వచ్చినట్లు మార్చేసిందని వ్యాఖ్యానించారు. 1951లో తొలి సవరణతో నెహ్రూ రాజ్యాంగ దుర్వినియోగానికి తెర తీశారని చెప్పారు. రాజ్యాంగం అడ్డొస్తే మార్చేద్దామని స్వయంగా నెహ్రూ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖ రాశారని ప్రస్తావించారు. 1975లో ప్రజల రాజ్యాంగ హక్కులన్నీ ఉల్లంఘిస్తూ ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించినపుడు రాజ్యాం?గానికి కేవలం 25 ఏళ్లు మాత్రమేనన్నారు. రాజ్యాంగాన్ని ఎడాపెడా మార్చే సంప్రదాయానికి తొలి ప్రధానిగా నెహ్రూయే తెర తీశారన్నారు. తండ్రి అడుగు జాడల్లో ఇందిరాగాంధీ సుప్రీంకోర్టు తీర్పులను కూడా తోసిరాజని 1971లో రాజ్యాంగాన్ని అడ్డగోలుగా మార్చేశారని చెప్పారు. ఇందిర న్యాయ వ్యవస్థను తన చెప్పుచేతల్లోకి తెచ్చుకొనే ప్రయత్నాల్లో భాగంగా వాటి రెక్కలు కత్తిరిస్తూ రాజ్యాంగ సవరణలు చేశారన్నారు. రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రి అయ్యాక ఆ కుటుంబం తీరులో మార్పేమీ లేదని చెప్పారు. షాబానో కేసులో మహిళల హక్కులను గౌరవిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఓటుబ్యాంకును కాపాడుకొనే ప్రయత్నాల్లో భాగంగా రాజీవ్‌గాంధీ సంబంధిత చట్టాల సవరణ ద్వారా నిర్వీర్యం చేశారన్నారు. రాజ్యాంగం రక్తం రుచి మరిగిన కాంగ్రెస్ కుటుంబం నుంచి నాలుగో తరం కూడా రాజ్యాంగం మీదదాడిని కొనసాగిస్తూనే ఉందని వ్యాఖ్యానించారు. ఆ కుటుంబ పాలనలో 75 సార్లు రాజ్యాంగాన్ని సవరించారన్నారు. ఆ పార్టీ రాజ్యాంగం ప్రకారం భారతదేశ తొలి ప్రధాని పటేల్ కావాలని అన్నారు. కాంగ్రెస్ కమిటీలు ప్రధానిగా వల్లభాయ్ పేరును ప్రతిపాదించినా, నెహ్రూ పేరును ఒక్క పీసీసీ ప్రతిపాదించకపోయినా ఆయన్నే ప్రధానిని చేశారని గుర్తు చేశారు. వెనుకబడిన కులాల నుంచి సీతారాం కేసరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైతే ఆయన్ను బాత్రూంలో బంధించి, పార్టీని కుటుంబం లాగేసుకుందని ఆరోపించారు. 1998లో వాజ్‌పేయి ఎంపీలను కొనుక్కొని ప్రభుత్వాన్ని బతికించుకొనే అవకాశం ఉన్నా రాజ్యాంగ స్ఫూర్తికి కట్టుబడి అధికారాన్ని వదులుకున్నారని ప్రస్తావించారు. కాంగ్రెస్ పాలనలో ఎంపీలను కొనడానికి ఉపయోగించిన కరెన్సీ కట్టలను పార్లమెంటులో ప్రదర్శించిన విషయాన్ని ప్రస్తావించారు. రాజ్యాంగాన్ని బీజేపీ కూడా సవరించిందని, అయితే, మంచి పనుల కోసమే చేశామని చెప్పారు.

# ఎన్టీఆర్ యుగపురుషుడు

(మొదటి పేజీ తరువాయి)

'తారకరామం' పుస్తకాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ సినీ ప్రస్థానం పుస్తకాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యుగపురుషులను సమాజం ఎప్పటికీ మరవదన్నారు. దీనికి ఎన్టీఆర్ నిదర్శనమన్నారు. 'ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువారంటే ఎన్టీఆర్ గుర్తుకొస్తారు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించి తెలుగువారి ఆత్మగౌరవం, అచ్చ తెలుగుదనంగా మారారు. పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లో సీఎం కావడం ఒక చరిత్ర. 1945లో మద్రాసుకు రైలు ఎక్కాక ఆయన జైత్రయాత్ర ఆగలేదు. సినీ పరిశ్రమలో ముందుగా జీతానికి ఉద్యోగంలో చేరి తర్వాత వెండితెరను ఏలారు. ప్రస్తుతం మూడేళ్లకు ఒక చిత్రం విడుదలవుతున్న సందర్భంలో ఆయన ఏడాదికి పది చిత్రాల్లో నటించేవారు. ఎన్టీఆర్ వైవిధ్యమైన పాత్రలను పోషించారు. రాముడు-రావణుడు, కృష్ణుడు-దుర్యోధనుడు ఇలా వైరుధ్య పాత్రలను పోషించినప్పుడు వాటికి ఎలా న్యాయం చేస్తారని పలుమార్లు నేను ప్రశ్నించాను. ఒక్కొక్కరిలో ఒక్కో గుణం ఉంటుందని, దాన్నే తాను చూపిస్తున్నానని ఎన్టీఆర్ చెప్పారు. సినిమాల్లో అనేక ప్రయోగాలు చేశారు. సినీరంగంలో 24 ఫ్రేమ్‌లను తెలియజేశారు. శ్రీకృష్ణుడు, వేంకటేశ్వరస్వామి పాత్రలను పోషించాల్సి వచ్చినప్పుడు మాంసాహారం తీసుకునేవారు కాదు. నేలపైనే నిద్రించేవారు. తనను ఆదరించిన ప్రేక్షకుల కోసం ఆయన శేషజీవితాన్ని అంకితం చేశారు. తొమ్మిది నెలల పాటు చైతన్యరథంపై రాష్ట్రమంతా పర్యటించారు. చివరికి పిల్లల పెళ్లిళ్లకు కూడా వెళ్లకుండా ప్రజల మ?ధ్య ఉన్నారు. ఆయన సీఎంగా పాలనకు కొత్త అర్థాన్ని ఇచ్చారు. రాజకీయంగా మహిళలకు రిజర్వేషన్లు కల్పించారు. ఢిల్లీని గజగజలాడించి నేషనల్ ఫ్రంట్‌ను అధికారంలోకి తీసుకొచ్చారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న నినాదాన్ని తీసుకొచ్చారు. క్యాపిటలిజం, కమ్యూనిజం.. మీది ఏ ఇజం అన్న విలేకరుల ప్రశ్నకు మరో ఆలోచన లేకుండా హ్యూమనిజం అని సమాధానం ఇచ్చారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047 రూపొందించాం. సమాజంలో ఆర్థిక అసమానతలను తొలగించడానికి ఎన్టీఆర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి. తెలుగుజాతి ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ ఉంటుంది' అని చంద్రబాబు అన్నారు.

## ఫోన్ ట్యాపింగ్, లగచర్ల కేసుల్లోనూ కేటీఆర్‌కు నోటీసులు?

తదుపరి చర్యలు ప్రారంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్ పేరు ఇప్పటి వరకు ఎఫ్‌ఐఆర్‌లో లేదు. కానీ, అరెస్టయిన పోలీసు అధికారి ఇచ్చిన వాంగ్మూలాల ఆధారంగా ఎప్పుడైనా కేటీఆర్ తదితరుల పేర్లు జత చేసే అవకాశం రాష్ట్ర పోలీసులకు ఉంది. అలాగే, లగచర్ల కేసులోనూ ఇప్పటికే అరెస్టయిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ స్థానిక నేత సురేష్ వాంగ్మూలాలు, ఫోన్ కాల్స్ వివరాలు, ఇతర సాంకేతిక ఆధారాలతో కేటీఆర్ పేరును నిందితుల జాబితాలో చేర్చే అవకాశం ఉంది. ప్రజాప్రతినిధుల అవినీతికి సంబంధించిన కేసుల్లో మాత్రమే గవర్నర్ అనుమతి అవసరం. క్రిమినల్ కేసుల్లో గవర్నర్ ముందస్తు అనుమతి పోలీసు శాఖకు అవసరం లేదు. అయినప్పటికీ ఫార్ములా ఈ కేసును ముందుంచి మిగతా కేసుల్లోనూ కేటీఆర్‌ను విచారించే అవకాశాలు కన్పిస్తున్నాయి. సోమవారం తర్వాత ఫార్ములా-ఈ కేసులో ఎఫ్‌ఐఆర్ నమోదు చేస్తారని, ఆ తర్వాత కేటీఆర్‌కు నోటీసులు ఇస్తారని సమాచారం. ఈ కేసులో కేటీఆర్ మీద తదుపరి చర్యలు తీసుకున్న తర్వాత మిగతా కేసుల్లో నోటీసుల పరంపర మొదలవుతుందని అంటున్నారు. పక్కాగా సాక్ష్యాధారాలు సేకరించిన తర్వాతే నిందితుల్లో కేటీఆర్‌ను చేర్చే విషయంలో ముందుకు వెళ్లాలని పోలీసు ఉన్నతాధికారులు భావిస్తున్నట్లు సమాచారం. సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటకు సంబంధించి హీరో అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడం ద్వారా వివిధ కేసుల్లో వాంటెడ్ లిస్టులో ఉన్న వారందరికీ ప్రభుత్వం ఒక ఝలక్ ఇచ్చినట్లయ్యిందని మాజీ పోలీసు అధికారులు అభిప్రాయపడుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సైతం అల్లు అర్జున్ అరెస్టు తర్వాత జాతీయ మీడియాతో మాట్లాడిన మాటలను గమనిస్తే, చట్టం తన పని తాను చేసుకుని పోతుందన్న వ్యాఖ్యల వెనుక అనేక అర్థాలున్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది.

# బహుముఖ ప్రతిభకు కేంద్రాలుగా గురుకులాలు!



సీఎం రేవంత్‌రెడ్డి శనివారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో కామన్ డైట్ ప్లాన్‌ను (ఉమ్మడి ఆహార ప్రణాళిక) ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యాశాఖకు రూ.21 వేల కోట్లు కేటాయించామని, భవిష్యత్‌లో ఇంకా నిధులు పెంచుతామన్నారు. విద్యాశాఖను గాడిలో పెట్టేందుకు ఆ శాఖను తానే స్వయంగా చూస్తున్నానని తెలిపారు. 'రానున్న రోజుల్లో నేను ఎక్కడికెళ్లినా రెసిడెన్షియల్ స్కూల్స్‌ను సందర్శిస్తా. పిల్లలతో మాట్లాడుతా. భోజనాన్ని పరిశీలిస్తా. ఎవరైనా తప్పిదాలకు పాల్పడితే వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. గురుకులాల విద్యార్థులు అనాథలు కాదు.. వాళ్లు రాష్ట్ర సంపద. వారికి నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉంది' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. విద్యార్థులతో మెస్ మేనేజ్‌మెంట్ కమిటీలను ఏర్పాటు చేయాలని, వారు తినే ఆహారాన్ని వాళ్లే పర్యవేక్షించే వీలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 1971లో ఉమ్మడి రాష్ట్రంలో పీవీ నరసింహారావు మొట్టమొదటిసారి రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రారంభించినట్లు సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో చదువుకున్న వాళ్లు ఎంతోమంది గొప్పగా రాణించారని.. ఐఏఎస్, ఐపీఎసలుగా ఎంపికయ్యారని.. బుర్రా వెంకటేశం ఐఏఎస్, మహేందర్ రెడ్డి ఐపీఎస్.. రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులే అని చెప్పారు. విద్యావ్యవస్థను సమూల ప్రక్షాళన చేసి, విద్యా ప్రమాణాలు పెంచాలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. పెరిగిన ధరలు, విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచుతున్నామని.. దేశ చరిత్రలో ఒకేసారి ఇంత మొత్తం పెంచడం ఎక్కడా జరగలేదని రేవంత్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత కరెంట్ ఇచ్చేందుకు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు సీఎం తెలిపారు.

**ప్రభుత్వ టీచర్లకంటే ఎక్కువ అర్హతలున్నాయా?**

రాష్ట్రంలోని 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటుండగా, 11 వేల ప్రైవేటు స్కూళ్లలో 33 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ప్రైవేట్ స్కూల్స్‌లో చదువు చెప్పే వారికి ప్రభుత్వ ఉపాధ్యాయుల కంటే ఎక్కువ అర్హతలున్నాయా అని ప్రశ్నించారు. బహుముఖ ప్రజ్ఞాశాలులుగా విద్యార్థులను మనం ఎందుకు తయారు చేయలేకపోతున్నాం? ఈ దిశగా మనం ఎందుకు ఆలోచించొద్దు? ఇది మన బాధ్యత కాదా? అని ప్రశ్నించారు. పిల్లలు మట్టిలో మాణిక్యాలని.. వారిలో ఉన్న బహుముఖ ప్రజ్ఞను గుర్తించాలని సూచించారు.

**ఆత్మపరిశీలన అవసరం**

'ఆర్థిక ఇబ్బందుల వల్ల తల్లితండ్రులు తమ పిల్లలను హాస్టళ్లలో చేర్పిస్తున్నారు. మనల్ని నమ్మి వారి పిల్లలను ఇక్కడకు పంపిస్తున్నారు. విద్యార్థుల మృతిపై మనం ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఫుడ్ పాయిజన్ జరిగి ఈ మధ్య ఒక బాలిక మరణించింది. ఆ బాలిక తల్లిదండ్రులు ఎంత బాధపడి ఉంటారు? శ్రీమంతుడైనా, పేదవాడైనా కన్నబిడ్డలను ఒకే విధంగా ప్రేమిస్తారు. మనల్ని నమ్మి వాళ్లు హాస్టళ్లకు పంపితే.. మనం ఎంత బాధ్యతగా ఉండాలో ఒక్కసారి ఆలోచన చేయాలి. ఇది మన గౌరవ ప్రతిష్ఠలను పెంచేదా? తగ్గించేదా? ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది' అని సీఎం రేవంత్ అధికారులకు, ఉపాధ్యాయులకు హితవు పలికారు. నైపుణ్యం లేకపోవడం వల్లే నిరుద్యోగ సమస్య పెరుగుతోందని సీఎం పేర్కొన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా నిరుద్యోగులకు నైపుణ్యాలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. మహేశ్వరంలో 60 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కిల్ డెవలెపమెంట్ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించి తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములను చేయాలని ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం వెల్లడించారు. ఇంజనీరింగ్ కోర్సు నాలుగేళ్లు కాగా రెండేళ్లు థియరీ, రెండేళ్లు శిక్షణ ఉండేలా సిలబ్‌సను మార్చటంపై ప్రభుత్వం కసరత్తు చేస్తుందని తెలిపారు. విద్యార్థుల యూనిఫామ్ కుట్టు పని రాష్ట్రంలోని మహిళా సంఘాలకు అప్పగించామన్నారు. కుట్టు పనికి ఇచ్చే రుసుం రూ.25 నుంచి రూ.75కు పెంచి వారికి అప్పగించామని తెలియజేశారు.

**మీలో టాలెంట్‌కు సాన పెట్టండి**

2028 ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్స్ అకాడమీ ఏర్పాటు చేయబోతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. క్రీడల్లో రాణించిన వారిని ప్రోత్సహించే ఉద్దేశంతో నిఖత్ జరీన్, సిరాజ్ లాంటి వారికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. 'క్రీడల్లో రాణించండి.. మీలో టాలెంట్‌కు సానపెట్టండి' అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. వారికి కావాల్సిన శిక్షణ అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. కార్పొరేట్‌కు ధీటుగా ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో రూ.120 కోట్ల పెట్టుబడితో 2 వేల మంది విద్యార్థులు చదువుకునేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

**విద్యార్థి పాటకు సీఎం ఫిదా**

చదువు ప్రాధాన్యతను తెలుపుతూ ఈ కార్యక్రమంలో నందకిశోర్ అనే 9వ తరగతి విద్యార్థి పాట పాడగా.. ఆ విద్యార్థిని సీఎం అభినందించారు. ఆ విద్యార్థితో ఎలా చదువుకుంటున్నావని అడిగారు. హాస్టల్‌లో పెడుతున్న ఆహారం ఎలా ఉంది? మెనూ ప్రకారం పెడుతున్నారా? అని సీఎం విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. చిలుకూరు గురుకుల పాఠశాలలో చదువుకుని ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్న పలువురు విద్యార్థులకు సీఎం ల్యాప్‌టాపలను అందజేశారు.

# విద్యార్థుల గుండెల్లో ట్రంప్ 'బెల్స్'

ఇది లక్షలాది మంది తెలుగు విద్యార్థులను ఆందోళనకు గురిచేస్తోంది. దీనితో అమెరికాలోని వివిధ విద్యాసంస్థల్లో చదువుకుంటున్న మన విద్యార్థులు జనవరి 20వ తేదీలోగా అమెరికాకు చేరుకోవాలనే ఉద్దేశంతో పరుగులు పెడుతున్నారు. ఇమిగ్రేషన్ నిబంధనలు కఠినతరం కావొచ్చనే ఉద్దేశంతో ఆ దేశ విశ్వవిద్యాలయాలు కూడా విదేశాల్లోని తమ విద్యార్థులు త్వరగా క్యాంపస్‌కు చేరుకోవాలంటూ నోటీసులు ఇస్తున్నాయి. జూమ్ మీటింగ్‌లు, వెబ్‌నార్‌లు ఏర్పాటు చేస్తున్నాయి. దీనితో సెలవుల కోసం ఇళ్లకు వచ్చిన తెలుగు రాష్ట్రాలకు చెందిన సుమారు 1.5 లక్షల మందికిపైగా విద్యార్థులు తమ సెలవులు పూర్తికాకుండానే అమెరికాకు పయనం అవుతున్నారు. మరోవైపు ట్రంప్ రాక నేపథ్యంలో స్టూడెంట్ వీసాలు కూడా గణనీయంగా తగ్గినట్టు తెలిసింది. గతేడాదితో పోల్చితే ఈసారి 40 శాతం వీసాలు తగ్గినట్లు కన్సలెట్సీలు చెబుతున్నాయి. అమెరికాలో చదువుకోవాలనుకొనే విద్యార్థులను ఇది నిరాశకు గురిచేస్తోందని పేర్కొంటున్నాయి.

**గత హయాంలోనే ట్రంప్ కొరడా..**

ట్రంప్ గతంలో తొలిసారి అమెరికా అధ్యక్షుడిగా అధికారం చేపట్టిన వెంటనే ఇమిగ్రేషన్ నిబంధనలను కఠినం చేశారు. వెనిజులా, మెక్సికోతోపాటు తొమ్మిది అరబ్ దేశాల విద్యార్థులు, జనం రాకపోకలపై ఆంక్షలు విధించారు. రకరకాల విద్యాసంస్థల్లో చదువుకుంటున్నట్టు అడ్మిషన్లు తీసుకొని ఫుల్‌టైమ్ ఉద్యోగాలు చేసే విదేశీ విద్యార్థులపై తీవ్ర ఆంక్షలు విధించారు. అడ్డదారుల్లో హెచ్%-%1 వీసాలు పొంది ఉద్యోగులుగా చలామణీ అయ్యే వారిని గుర్తించి వీసాలు రద్దు చేసేం దుకు కూడా చర్యలు చేపట్టారు. అంతేకాదు.. అమెరికాకు వెళ్లే విదేశీ విద్యార్థులకు సంబంధించి ఏ చిన్న పొరపాటు ఉన్నా స్వదేశాలకు తిప్పి పంపారు కూడా. అమెరికన్లకు దక్కాల్సిన ఉద్యోగాలను విదేశాలకు చెందినవారు ఎగరేసుకెళ్తున్నారన్న ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్టు ట్రంప్ ప్రకటించడం గమనార్హం.

**ఇప్పుడు మరింత కఠినంగా ఆంక్షలు!**

ఇటీవలి ఎన్నికల్లోనూ ట్రంప్ ఇదే తరహాలో ప్రకటనలు చేశారు. విదేశాలకు చెందిన భార్యాభర్తలు అమెరికాలో ఉంటూ పిల్లలను కంటే వారికి అమెరికన్ పౌరసత్వం (బర్త్ రైట్స్) ఇవ్వబోమని తేల్చి చెప్పారు.

# జనాలను మభ్యపెట్టేందుకే బాబు 'విజన్'



బాలాజీ చెరువు: సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన విజన్%-%2047 జనాలను మభ్యపెట్టేందుకేనని, ఆ విషయంలో ఆయన ఘనుడని మాజీమంత్రి వైఎస్సార్‌సీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు విమర్శించారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన విజన్-2047 పేదల అభివృద్ధికి దోహదపడేలా ఉండాలన్నారు. కాకినాడలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే.. గతంలో విజన్%-%2020 ప్రవేశపెట్టినప్పుడే కమ్యూనిస్టులు 'విజన్%-%2020.. చంద్రబాబు 420'గా.. వరల్డ్ బ్యాంకు జీతగాడుగా పిలిచేవారు. ఇప్పటికీ ఆయన విజన్‌లో ఎలాంటి మార్పులేదు. విజన్%-%2047 గురించి మాట్లాడే ముందు 2024 పరిపాలన విధానంపై ఆయన ఆలోచించాలి. విజన్ అనేది పేదవాడికి సహాయం చేయడానికి ఉండాలి. కానీ.. చంద్రబాబు ఒక్క రూపాయి అయినా సహాయం చేశారా? రైతులకు రూ.20 వేలు పెట్టుబడి రాయితీ, ఉచిత పంటల బీమా ఊసేలేదు. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు ఆయన 2014లో రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేశారు. చంద్రబాబు 1998లో రూ.2 కోట్ల 50 లక్షలతో మెకాన్సీ సంస్థ ద్వారా విజన్ డాక్యుమెంట్ తయారుచేయించారు. అందులో.. అన్ని సంస్థలను ప్రైవేటీకరణ చేసి యూజర్ ఛార్జీలు వసూలుచేయమని ఉంది.

**మెడికల్ సీట్లు వద్దనడమే బాబు విజన్..**

జగన్ హయాంలో 17 మెడికల్ కళాశాలలకు అనుమతిచ్చి ఐదింటిని పూర్తిచేస్తే చంద్రబాబు వాటిని ప్రైవేట్‌పరం చేస్తున్నారు. మెడికల్ సీట్లు వద్దని కేంద్రానికి లేఖ రాయడం చంద్రబాబు విజన్. అలాగే, వలంటీర్లు, బేవరేజ్ కార్పొరేషన్ సిబ్బందినీ తొలగించి వారిని రోడ్డున పడేశారు. సంపద సృష్టి అంటూ ప్రచారం చేస్తున్నా కొంతమందికే సంపద కలుగుతోంది. అమరావతికి రూ.15వేల కోట్ల అప్పు దొరకిందన్న అనందం తప్ప పేదవాడికి పది రూపాయలు సహాయం చేశామన్న సంతోషంలేదు.

# రైతుల 'ఢిల్లీ చలో' ఉద్రిక్తం

ఘటనలో 17 మంది రైతులకు గాయాలయ్యాయి. దీంతో శంభు సరిహద్దు వద్ద ఉద్రిక్తత ఏర్పడింది. ముందు జాగ్రత్తగా హరియాణా ప్రభుత్వం ఈ నెల 17 వరకు అంబాలా పరిసర ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. వాస్తవానికి రైతులు ఇదే నెల 6, 8 తేదీల్లో కూడా ఈ సరిహద్దు దాటేందుకు యత్నించి పోలీసులు అడ్డుకోవడంతో విఫలమయ్యారు. శనివారం కూడా మరోసారి అడ్డుకోవడంతో తమ ఢిల్లీ చలో కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నారు. మరోవైపు, ఈ నెల 16న పంజాబ్ బయట ట్రాక్టర్ల ర్యాలీ, ఈ నెల 18న పంజాబ్‌లో రైల్ రోకో చేపడ్తామని రైతు నాయకుడు సర్వాన్ సింగ్ పంధేర్ ప్రకటించారు. రైతుల డిమాండ్లను కేంద్రం వెంటనే పరిష్కరించాలంటూ పంజాబ్ రైతు నేత జగ్జీత్ సింగ్ కన్నౌర్ సరిహద్దు వద్ద నవంబరు 26న నిరాహార దీక్ష ప్రారంభించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారుతోందని రైతు సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆసుపత్రిలో బెడ్ల కోసం పోటీ

**విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**

**మంది మార్బలంతో దండయాత్ర చేయకండిగురుకుల సమస్యలను తీర్చాలి**

**బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ**



దేవరకొండ డిసెంబర్ 14 వార్త మిర్రర్ :బిఆర్ఎస్ గురుకుల బాటతో కాంగ్రెస్ ప్రభుత్వానికి చలనం రావడం జరిగింది అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ..... కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పాఠశాలలను సంక్షోభ పాఠశాలలుగా మార్చడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు.సామాన్య విద్యార్థుల్లో భయాందోళనలు, తల్లిదండ్రులలో ఆవేదన రేపారు అని అన్నారు.పాఠాలు చెప్పే చోట పాము కాట్లతో విద్యార్థుల ప్రాణాలు పోయాయి అని తెలిపారు.బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులు ఎవరెస్టు వంటి శిఖరాలను అధిరోహిస్తే .. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆసుపత్రి బెడ్లను ఎక్కించారు అని గుర్తు చేశారు.పదేళ్ల కేసీఆర్ పాలనలో గురుకుల విద్యాలయాల్లో సీట్ల కోసం పోటీ .. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆసుపత్రిలో బెడ్ల కోసం పోటీ పడ్డారు అని ఆరోపించారు.దొంగలు పడ్డ ఆరు నెలలకు అన్నట్టు ఇప్పుడు గురుకులాల బాటపట్టారు అని ఆయన అన్నారు.గురుకులాల మొక్కుబడి సందర్శన కాదు ..ఆ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు.ఫోటోలకు పోజులు ఇవ్వడం కాదు–పట్టెడు పనికొచ్చే బువ్వ పెట్టి పొట్టలు నింపలి అని కోరారు.కెమెరాల ముందు హంగామా చేసుడు కాదు–గురుకుల బిడ్డల గుండెచప్పుడు వినలి అని తెలిపారు.మంది మార్బలంతో దండయాత్ర చేయకండి– గురుకుల సమస్యలను తీర్చే ప్రయత్నం చేయాలి అని కోరారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 14

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గురుకుల పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే మనుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డిరాజగోపాల్ రెడ్డి ఘన స్వాగతం పలికిన విద్యార్థినులు సిబ్బంది. తరంతరం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని గ్రేహౌండ్స్ అసాల్ట్ కమాండ్ ఎన్. శుభం ప్రకాష్ ఐపిఎస్ తో కలిసి ప్రారంభించిన. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనంతరం విద్యార్థినులు వారి తల్లిదండ్రులతో కలిసి హాస్టల్లో భోజనం చేసిన రాజ్ గోపాల్ రెడ్డి మెస్ చార్జీల పెంపు అనేది ఎప్పటినుండో ఉన్న డిమాండ్సీ ఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారం అందించానే ఉద్దేశ్యంతో మెస్ కాస్మోటిక్ చార్జీలు 40% శాతానికి పెంచడం అదేవిధంగా సన్నబియ్యం అందించడం ద్వారా పిల్లలు హర్షిస్తున్నారని అన్నారు.ఆహర భద్రతను నిర్ధారించడానికి మరియు ఆహర కాలుష్యం మరియు ఆహర వల్ల కలిగే అనారోగ్యాలను నివారించడానికి సంస్థాగత యంత్రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం రాష్ట్ర స్థాయి మరియు సంస్థ స్థాయిలో ఆహర భద్రత కోసం టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసింది అన్నారు. పాఠశాల పరిసరాలను శుభ్రం చేయాలని అధికారులను సూచించారు.గురుకుల హాస్టల్ లో భోజనం సరిగ్గా పెడుతున్నారా,బోధన సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మాణానికి కూడా ప్రభుత్వం శ్రీకారం చూట్టింది అని అన్నారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ఏర్పాటు వంటి వినూత్న కార్యక్రమాలు విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యా పాఠ్యేతర మౌలిక సదుపాయాలు అందించడంలో నిబద్ధతను చూపుతున్నాం అన్నారు.ప్రస్తుతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టల్లో మరింత నాణ్యమైన ఆహారాన్ని అందించడంతోపాటు మెరుగైన విద్య బోధనా అవకాశాలను పెంపొందించడానికి సర్కార్ ప్రయత్నిస్తోందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు..ప్రతి విద్యార్థికి శారీరక, మానసిక దృఢత్వం అవసరం పిల్లల నైపుణ్యాన్ని



గుర్తించి వారికీ ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి.ప్రపంచంతో పోటీపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలి పిల్లలకు విద్య పై అవగాహనా కల్పిస్తూ క్రమశిక్షణ తో ఉండాలని విద్యార్థులకు సూచించారు.ఆరోగ్యం బాగుండాలంటే మంచి ఆహారం తీసుకోవాలి మెస్ ఛార్జ్ ల పెంపు చేయడం ఆనందకరం పిల్లలకు ఆహారం చల ప్రాధాన్యం వారికీ నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలి. మన పిల్లల్ని మనం ఇంట్లో ఎలా చూసుకుంటామో హాస్టల్లో ఉండే పిల్లల్ని సిబ్బంది అలాగే చూసుకోవాలి. ప్రభుత్వం విద్యా వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుంది.ప్రతి ఒక్కరు కష్టపడి చదివి తల్లిదండ్రులకు ఈ ప్రాంతానికి దేశానికి పేరు తేవాలి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, మునుగోడు సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, ఎండి హన్ను బాయ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వీధి నాటకాల ద్వారానే పాలకుల డొల్లతనం బట్టబయలు

**పిఎ దేవి, సామాజిక కార్యకర్త,మాజీ ప్రజానాట్య మండలి మాజీ రాష్ట్ర కార్యదర్శి**




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 14

ప్రజానాట్య మండలి యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల కేంద్రంలోని సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన షాట్ లో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజానాట్య మండలి నిర్వహించే వీధి నాటకాల ద్వారానే పాలకుల డొల్లతనం బట్టబయలు అవుతుంది సామాజిక కార్యకర్త, ప్రజానాట్య మండలి మాజీ రాష్ట్ర కార్యదర్శి పిఎ దేవి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో పరిపాలించిన పాలకులు, నేడు పరిపాలిస్తున్న పాలకులు అభివృద్ధి మాట మర్చిపోయి అసెంబ్లీ సాక్షిగా తిట్టుకోవడానికే సరిపోతుంది అని వారు అన్నారు. అదేవిధంగా ప్రశ్నించే గొంతులను నొక్కేసే ప్రయత్నం పాలక ప్రభుత్వాలు చూస్తున్నాయి అని వారు అన్నారు. అదేవిధంగా గ్రామీణ స్థాయి కళలు అంతరించి పోయి బడా కార్పొరేట్ శక్తులు కలలపై ప్రభావం చూపే విధంగా కార్పొరేట్ స్థాయిలో సంస్కృతిని సాంప్రదాయాన్ని దెబ్బ తీసే విధంగా సినిమాలు తీస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాలక ప్రభుత్వాలు ఇలాంటి అశ్లీల వినోదాన్ని ఇచ్చే సినిమాలను రద్దు చేయకుండా పరిమిషన్లు ఇచ్చి ప్రజలను యువతను నాశనం చేస్తున్నారని వారు అన్నారు. ప్రజలు చైతన్యవంతమై ప్రజా కలలను ప్రోత్సహించాలని వీధి నాటకాలను బలపరిచే విధంగా కలలను ఆదరించాలని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, కాకం ఆంజనేయులు, ప్రజానాట్యమండలి మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు అవ్వారు గోవర్ధన్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటేపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, మద్దురి ఐలయ్య,దేశపాక రవి తదితరులు పాల్గొన్నారు

# యువతలో పోటీతత్వం పెంపొందించాలి

## వీ క్విజ్ విజేతలకు బహు మతులు




విశాఖపట్నం వార్త మిర్రర్ యువతలో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు క్విజ్ పోటీలు దోహదపడతాయని అభ్యుదయ రచయితల సంఘం జిల్లా కార్యదర్శి ఉప్పల అప్పలరాజు పేర్కొన్నారు. విశాఖ పుస్తక మహోత్సవంలో భాగంగా శనివారం నాడు టర్నర్స్ చౌల్ట్రీ లో విశాలాంధ్ర బుక్ హౌస్, వీ డెంటల్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో " వీ క్విజ్ " పేరుతో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. భారత రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో భారత రాజ్యాంగం ప్రధాన అంశంగా ఈ పోటీలు జరిగాయి. నగరంలోని వివిధ కళాశాలకు చెందిన విద్యార్థులు ఏడు గ్రూపులుగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఏ.వి.ఎన్. కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రాజెక్ట్ ఆఫీసర్, జువాలజీ హెచ్.ఓ.డి. డాక్టర్ ఎ. అర్చన క్విజ్ నిర్వహణలో అత్యంత ఉత్కంఠ భరితంగా సాగింది. కె. ప్రసన్నకుమార్ రూపొందించిన ప్రశ్నావళి పోటీదారుల్లో ఉత్సాహాన్ని నింపింది. వీ డెంటల్ హాస్పిటల్ డైరెక్టర్ కె.ఎం.కె. రమేష్ విజేతల వివరాలు ప్రకటించారు. డాక్టర్ వి. ఎస్. కృష్ణ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు ప్రథమ స్థానం, విశాఖ ఉమెన్స్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ విద్యార్థినిలు ద్వితీయ స్థానం,మిస్సెస్ ఎ.వి.ఎన్. కాలేజీ విద్యార్థులు తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. విజేతలకు అతిథులు బహుమతులు బహుమతులు. సర్టిఫికెట్లు అందజేశారు. నెలరోజుల పాటు విశాఖ పుస్తక మహోత్సవాన్ని నిర్వహించడంతోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు కృషి చేసిన విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ పి.ఏ. రాజు ను ఈ సందర్భంగా అతిథులు ఘనంగా సత్కరించారు.



## చెన్నయ్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు

**షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాస్ గ, పెద్దలు శ్రీ విష్ణుకుమార్ రాజు , పలువురు ప్రముఖులతో హాజరైన ప్రముఖ సినీ నటి శ్రీలల**

విశాఖపట్నం వార్త మిర్రర్ చెన్నయ్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది .ఈ కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులతో పాటు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు , ప్రముఖ సినీనటి శ్రీ లీల ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ అధునాతన కలెక్షన్లతో, ప్రజలందరినీ ఆకర్షిస్తుందని అన్నారు. చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభించడం సంతోషంగా ఉందని, షో రూమ్ వల్ల ఎంతోమందికి ఉపాధి లభిస్తుంది అన్నారు. ప్రజల అభిరుచికి తగ్గట్టుగా వస్త్రాలు అందిస్తున్న చెన్నై షాపింగ్ మాల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అందరికి అందుబాటు ధరలో వస్త్రాలు లభిస్తాయని, కంచి, ధర్మవరం ,పట్టు వస్త్రాలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే శ్రీపల్లా శ్రీనివాస్ గారు ,గౌరవ పెద్దలు నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు గారు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థకు పెద్దపీట వేస్తుంది.. రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్

వార్త మిర్రర్ శంషాబాద్కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థకు పెద్దపీట వేస్తుందని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఉన్న ఎస్సీ ప్రభుత్వ హాస్టల్ ప్రభుత్వం చేపట్టిన కామన్ మీట్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఎస్సి హాస్టల్ సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థకు పెద్దపీట వేస్తుందని విద్యార్థుల భాగోగులకు అనేకమైన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగా డైట్ కాస్మోటిక్ చార్జీలు 40 శాతం పెంచడం జరుగుతుందని తెలిపారు విద్యార్థుల భాగం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎలివేలుల కృషి చేస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థుల యోగక్షేమాలని అడిగి తెలుసుకున్నారు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు రాబోయే రోజుల్లో విద్య రంగంలో సమూహ మార్పులు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలిపారు కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రిస్వి, పార్టీ నాయకులు గణేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు



## వైద్య విజ్ఞాన ప్రదర్శనలో చిలుకూరి ప్రద్యుమ్నకి జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి

సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 14 :( వార్త మిర్రర్ )

భువనగిరిలో నిర్వహించిన జిల్లా స్థాయి వైద్య విజ్ఞాన ప్రదర్శనలో చౌటుప్పల్ గురుకుల పాఠశాల ఏడో తరగతి చదువుతున్న సంస్థాన్ నారాయణపూర్ చెందిన విద్యార్థిని చిలుకూరి ప్రద్యుమ్న జిల్లా ద్వితీయ బహుమతినిఅందుకున్నారు. శనివారము పాఠశాలలో డైట్ చార్జీల ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐపీఎస్ ఆఫీసర్ శుభం నార్గల్ , చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,డీఈఓ సత్యనారాయణ, చౌటుప్పల్ మాజి జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి ప్రిన్సిపల్ సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు



## శంకర్పల్లి ఎస్సీ బాలికల, బాలుర వసతి గృహాల్లో కొత్త మెనూ షురూ: మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

శంకర్పల్లి ,డిసెంబర్: 14:(వార్త మిర్రర్)సర్కారు గురుకులాల బాట కార్యక్రమంలో భాగంగా శనివారం శంకర్పల్లి మండల కేంద్రంలో గల ఎస్సీ బాలికల బాలుర సంక్షేమ వసతి గృహాల్లో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి కొత్త కామన్ డైట్ మెనూను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డైట్, కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం ఇటీవల పెంచిందని గుర్తు చేశారు. దీంతో ఎనిమిదేళ్ల తర్వాత డైట్ చార్జీలు 40%, పదహారేళ్ల తర్వాత కాస్మోటిక్ చార్జీలు 200% పెరగనున్నాయని తెలిపారు. వీటిని నేటి నుంచే ప్రభుత్వం అమలు చేయనుందన్నారు. డైట్ చార్జీల వివరాలను అందరికీ కనిపించే విధంగా ఫ్లెక్సీల ద్వారా ప్రదర్శించారు. కామన్ డైట్ మెనూ, యూనిఫాం ప్రిపరేషన్ ప్రొసీజర్, స్టాండర్డైజేషన్ ఆఫ్ స్టోరేజ్, కిచెన్, డైనింగ్ ఏరియా మెయింటెనెన్స్ కోసం విస్తృత ప్రచారాన్ని నిర్వహించాలని కమిషనర్ అధికారులకు సూచించారు. అనంతరం హాస్టల్ లను సందర్శించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. విద్యార్థులతో వారు ముచ్చటించి వారితో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో గిరిరాజు, మెడికల్ ఆఫీసర్ డా. రేవతి, కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్, మేనేజర్ అంజని కుమార్, వార్డెన్లు జయప్రద, వార్డు ఆఫీసర్లు ఉన్నారు.




## వక్తృత్వ పోటీల్లో డిడి కాలని నారాయణ పాఠశాల విద్యార్థుల ఘన విజయం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 14..

మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్ (వక్తృత్వ ) పోటీల కార్యక్రమం. నారాయణగూడ జోన్ పరిధిలో చాలా విజయవంతంగా జరిగింది. డిడి కాలని పాఠశాలలోని విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.కిరణ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ , మోటివేషనల్ స్పీకర్, కోర్ అకాడమీ డైరెక్టర్, జిఎం గోపార్ రెడ్డి, ఏజీఎం బాల పరమేశ్వర రావు పాల్గొని విద్యార్థులు వారి యొక్క ప్రతిభను వెలికి తీయడం కోసం భాషాభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందన్నారు.భవిష్యత్ లో వారు ఎలాంటి ఇంటర్వ్యూలలో పాల్గొన్న కూడా వారి యొక్క భాషానైపుణ్యం వారికి ఎంతో ఉపయోగపడుతుందనివారి మాటలలో తెలియజేశారు. డిడి. కాలని నారాయణ విద్యార్థులు అధికంగా మొదటి స్థానంలో విజేతలుగా నిలవడం ఎంతో గర్వించబడిన విషయం అని వారి మాటులలో తెలియజేరు. ఈ కార్యక్రమానికి సాఫ్ట్ స్కిల్స్ తెలంగాణ హెడ్ వేద, సాఫ్ట్ వేర్ టి ఎల్ షఫి, ఆర్.ఎస్. టి యోగేంద్ర, సాఫ్ట్ వేర్ బృందం పాల్గొన్నారు. ఇంకా పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సవిత , హైస్కూల్ ఆర్ అండ్ డి మనోహార్ రెడ్డి ,హెడ్ మహేశ్వరి, హైస్కూల్ కో ఆర్డినేటర్ ఆజాద్, ఈ చాంప్స్ కో–ఆర్డినేటర్ లక్ష్మీభవాని, ఈ– కిడ్స్ కో– ఆర్డినేటర్ మార్ జహాన్, ఏవో మల్లికార్జున్ రెడ్డి, ఏడి (ప్రసన్న) వి పి శ్రీలేఖ, ఉపాధ్యయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## యాదగిరిగుట్ట మున్సిపల్ పట్టణంలో గల %ంష% బాలికల హాస్టల్ ను తనిఖీ చేసిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట పట్టణంలో గల బాలికల హాస్టల్ ను తనిఖీ చేసి హాస్టల్లో ఉన్న బాలికల ను వారికి ఏవిధమైన వసతులు వున్నాయని అలాగే వారికి వున్న సమస్యలను అడిగి తెలుసుకుని వారితో పాటు కూర్చొని నాష్ట.టిఫిన్. చేసిన ఆలేరు .ప్రభుత్వ విప్.. బీర్ల ఐలయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్న యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్ గారు,మాజీ శీర శ్రీశైలం,పట్టణ అధ్యక్షులు భందరపు బిక్షపతి గౌడ్,,మున్సిపల్ కౌన్సిలర్ ముక్కార్ల మల్లేష్ యాదవ్,, గుండ్లపల్లి భరత్ గౌడ్,,బిట్టు హరీష్,గౌలికర్ రాజేష్,మండల మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## కరెంట్ షాక్ తో మేక మృతి

వార్త మిర్రర్ మల్లాపూర్ డిసెంబర్ 14 :

మల్లాపూర్ మండల కేంద్రం లోని ఎల్లమ్మ చెరువు దగ్గర ఉన్న ట్రాన్స్ఫార్మర్ ఎలాంటి కంచె లేకుండా గడ్డి పెరిగి ఉండడంతో అటుగా వెళ్లిన అరికంటి గంగ మల్లయ్య అనే గొర్ల కాపరి పెద్ద మేక దాదాపు 30 కేజీల బరువు కలిగి 22వేల ధర పలికే మేక అది విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ విధంగా జరిగిందని గంగ మల్లయ్య తెలిపారు. జూనియర్ లైన్మెన్ రంజిత్ వచ్చి పరిశీలించారు. మల్లాపూర్ మండల కేంద్రంలో ఇలాంటి సంఘటనలు పలుమార్లు జరిగాయని అఖిల భారత యాదవ సంఘం మండల అధ్యక్షుడు సంఘ గంగరాజం మాట్లాడుతూ ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారులకు మరియు దారి ఉన్న దగ్గర ట్రాన్స్ఫార్మారాలకు గడ్డి లేకుండా చేసి కంచె నిర్మించాలని మండల యాదవుల తరఫున డిమాండ్ చేశారు

# కామన్ డైట్ మెనూ ప్రారంభం



వార్త మిర్రర్ మల్లాపూర్ డిసెంబర్ 14 :మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతిగృహం, ఎస్టీ బాలికల మినీ గురుకుల పాఠశాలలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కామన్ డైట్ మెనూ కార్యక్రమం అధికారులు ప్రజాప్రతినిదులు కలిసి శనివారం ప్రారంభించారు. ప్రభుత్వం కాస్ఫోటిక్ ఛార్జీలు, డైట్ చార్జీలు విద్యార్థులకు సరిపడా పెంచినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, మెనూ అమలు విధానంలో అధికారులు నిర్లక్ష్యం పాటించవద్దని సూచించారు. డిప్యూటీ తహసిల్దార్ పి శ్రీనివాస్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సురేష్, ప్రధానోపాధ్యాయురాలు వనమాల ప్రియాంక, పేరెంట్స్, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇట్టెడి నారాయణరెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎలా జలపతి రెడ్డి, డైరెక్టర్ నుతి పెల్లి రాజం, మాజీ అధ్యక్షులు నల్ల రాజన్న, అంతడేపుల నరసయ్య, నాయకులు, ఉపాధ్యాయురాలు సుమలత, శ్రీలత, సులోచన, జ్యోతి, అరుణ, వనిత, నవత, సిబ్బంది ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులపై దాడి హేయమైన చర్య

ఏఎస్ఐ రమేష్ కు వినతి పత్రం అందజేస్తున్న మహేశ్వరం నియోజకవర్గ జర్నలిస్టులు

వార్త మిర్రర్ ప్రతినిధి మహేశ్వరం , డిసెంబర్ 14 : ఇటీవల కాలంలో జర్నలిస్టులపై దాడులు నిత్య కృత్యంగా మారాయని, ఇది చాలా బాధాకరమని మహేశ్వరం నియోజకవర్గ జర్నలిస్టులు అన్నారు. గత 4 రోజుల క్రితం నటుడు మంచు మోహన్ బాబు ఇంటి వద్ద నెలకొన్న పరిస్థితులను ప్రజలకు తెలియజేయడానికి వెళ్ళిన జర్నలిస్టువపై దాడి చేసిన సందర్భంగా శనివారం మహేశ్వరం చౌరస్తా అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు వద్ద నిరసన తెలియజేశారు. అనంతరం మహేశ్వరం పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఏఎస్ఐ రమేష్ కు మోహన్ బాబుకు అరెస్టు చేయాలని ఫిర్యాదు చేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఇది ప్రజాస్వామ్యంలో భావ ప్రకటన స్వేచ్ఛను హరించడమేనన్నారు. వార్తను కవర్ చేసేందుకు వెళ్లిన రిపోర్టర్ల పైన దాడి చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. రోజు రోజుకూ దాడులు పెరిగి పోతున్న నేపథ్యంలో జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. మీడియా ప్రతినిధులపై దాడి చేసిన వారిని, ప్రోత్సహించిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై హత్యాయత్నం కేసులో అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ఇటీవల కాలంలో జర్నలిస్టులపై దాడులు నిత్య కృత్యంగా మారాయని, ఇది చాలా బాధాకరమన్నారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాలుఫ తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మరోసారి జర్నలిస్టులపై జరగకుండా ప్రభుత్వం ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మహేశ్వరం జర్నలిస్టులు కోరారు. గాయపడ్డ టీవీ9 రంజిత్ కు కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని మహేశ్వరం జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు జగన్ రెడ్డి, కబీర్, బంటు వెంకటేశం, తడక నరసింహ , పల్స నరసింహ, పాల కుర్ల వెంకటేష్, జనార్ధన్, గాజుల నరసింహ, మోదీని సంతోష్ ,శ్రీను ,రాజేష్, ప్రవీణ్, వెంకటేశం, గొంగడి శ్రీను, రాజేశ్వరి, ముత్తయ్య ముదిరాజ్, ప్రభాకర్, చంద్రశేఖర్, నాగేష్, శివ తదితరులు పాల్గొన్నారు.



## వార్త మిర్రర్ జర్నలిస్టును సన్మానించిన బ్రహ్మసూత్ర మరకత శివాలయ ఆలయ కమిటీ

శంకర్‌పల్లి ,డిసెంబర్:14:(వార్త మిర్రర్):శంకర్‌పల్లి మండల చందిప్ప గ్రామ శివారులో చాళుక్య రాజులు వెయ్యి ఏళ్ల క్రితం స్థాపించిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో శనివారం మండల, మున్సిపాల్టీకి చెందిన వివిధ పత్రికల జర్నలిస్టులు స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ అర్చకులు ప్రమోద్ జర్నలిస్టులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వార్త మిర్రర్ జర్నలిస్టు శివ సాయి ను, వివిధ పత్రికల జర్నలిస్టులను స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి, స్వామి వారి చిత్రపటాలను బహుకరించారు. స్వామికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తామని జర్నలిస్టులు తెలిపారు. అభయానికి మారుపేరుగా నిలిచే మరకత లింగేశ్వరుడు ఆరోగ్య దైవమని ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర రాజు స్వామి అన్నారు. మరకత శివుడి ఆశీస్సులతో ప్రజలు సుఖ శాంతులతో ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు సదానందం గౌడ్, అన్నదాన కార్యక్రమ చైర్మన్ దర్శన్ గౌడ్, వైస్ చైర్మన్ శేఖర్, కమిటీ సభ్యులు హనుమంతు, గోపాల్, వెంకటస్వామి, లీలావతి, జనార్ధన్ పాల్గొన్నారు.

# తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యార్థులు భాగ్య స్వాములు అవ్వాలి

### ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ డిసెంబర్ 14 వార్త మిర్రర్ :దేవరకొండ నియోజక వర్గంలోని కొండమల్లేపల్లి మండలంలోని చెన్నారం గేట్ వద్ద ఉన్న ట్రైబల్ గురుకుల (బాలికల) పాఠశాలలో దేవరకొండ మండల పరిధిలోని కొండభీమనపల్లి వద్ద ఉన్న బీసీ వెల్ఫేర్ (బాలుర)పాఠశాలలో దేవరకొండ మండల పరిధిలోని పెంచికల్ పహాడ్ లో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ (బాలికల) గురుకుల పాఠశాలలు మరియు హాస్టల్ లు ఆకస్మికంగా తనిఖీ చేసి,ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలు 40%శాతం పెంచిన అనంతరం విద్యార్థులకు అందుతున్న బోజన మరియు ఇతర సౌకర్యాల గురించి విద్యార్థులతో నేరుగా మాట్లాడిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.గురుకుల హాస్టల్ లో భోజనం సరిగ్గా పెడుతున్నారా,బోధన సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మాణానికి కూడా ప్రభుత్వం శ్రీకారం చూట్టింది అని అన్నారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ఏర్పాటు వంటి వినూత్న కార్యక్రమాలు విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యా పాఠ్యేతర మౌలిక సదుపాయాలు అందించడంలో నిబద్ధతను చూపుతున్నాం అన్నారు.ప్రస్తుతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టల్లో మరింత నాణ్యమైన ఆహారాన్ని అందించడంతోపాటు మెరుగైన విద్య బోధనా అవకాశాలను పెంపొందించడానికి సర్కార్ ప్రయత్నిస్తోందని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారం అందించానే ఉద్దేశ్యంతో మెస్ కాస్మోటిక్ చార్జీలు 40% శాతానికి పెంచడం అదేవిధంగా సన్నబియ్యం అందించడం ద్వారా పిల్లలు హర్షిస్తున్నారని అన్నారు.ఆహార భద్రతను నిర్ధారించడానికి మరియు ఆహార కాలుష్యం మరియు ఆహార వల్ల కలిగే అనారోగ్యాలను నివారించడానికి సంస్థాగత యంత్రాంగాన్ని



అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం రాష్ట్ర స్థాయి మరియు సంస్థ స్థాయిలో ఆహార భద్రత కోసం టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసింది అన్నారు. పాఠశాల పరిసరాలను శుభ్రం చేయాలని అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, కొండమల్లేపల్లి మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి,మాజి వైస్ ఎంపీపీ కాసార్ల వేంకటేశ్వర్లు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూనూస్,యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి,విజేందర్ రెడ్డి, నాటరాజు, ఆర్ సి ఓ బాల్ రాం నాయక్, ఆర్డీవో రమణా రెడ్డి, ఎంపిడిఓ బాలరాజు,ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ లింగం,మాజి ఎంపీటీసీ జగన్,లాలు నాయక్, మాజి సర్పంచులు రాములు నాయక్,సత్యం, భీమ్సిగ్, బాల్సింగ్, రాములు , యువ నాయకులు బాబు రామ్ నాయక్,ప్రిన్సిపాల్ లు శారధ, కళ్యాణి,విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ, బొమ్మగాని ధర్మభిక్షం ల స్ఫూర్తితో నల్లగొండ లో బీసీల నాయకత్వాన్ని బలోపేతం చేస్తాం

### దాసు సురేశ్, వ్యవస్థాపక అధ్యక్షులు - బీసీ రాజ్యాధికార సమితి

నల్లగొండ జిల్లా వార్తా మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్)...

ఊరికి ఒకరు కలిసి వస్తే రాష్ట్రంలో, దేశంలో రాజకీయ పార్టీలకు బీసీల పట్ల అనివార్యత సృష్టిస్తామని., ఇంటికొకరు కలిసి వస్తే రాజ్యాధికారాన్ని అట్టడుగు వర్గాల చేతిలో బహుమతిగా అందిస్తామని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ పిలుపు నిచ్చారు..రాజ్యాధికారం కోసం బీసీలు చేస్తున్నది ధర్మ పోరాటమని పేర్కొన్నారు.. బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్ ఛార్జ్ గండి వీరేందర్ నేతృత్వంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు కర్నాటి యాదగిరి మరియు కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి నేతృత్వంలో నల్గొండ టౌన్ నందు గల ఎస్. బి. ఆర్ గార్డెన్ నందు నిర్వహించిన జిల్లా వ్యాప్త ముఖ్య నాయకుల రౌండ్ టేబుల్ సమావేశానికి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ ముఖ్య అతిధిగా విచ్చేసారు.. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ చైర్మన్ జెల్ల మార్కండేయ , బహుజన ముక్తి పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు దాసు రామ్ నాయక్, బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షులు బొంగు ప్రసాద్ గౌడ్ విచ్చేసారు ..అట్టడుగు వర్గాలు బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడకపోవడం వల్లనే అగ్రవర్ణాల అజమాయిషి కొనసాగుతుందని., అధికారం కోసం బీసీలు తిరగబడితే అనివార్యంగా అగ్రవర్ణాలు వారి కుర్చీలు ఖాళీ చేసే రోజు ఎంతో దూరంలో లేదని దాసు సురేష్ వెల్లడించారు .. అగ్రవర్ణాల ప్రజలు తమ వాటాను తాము అనుభవించుకుంటూనే బీసీ ఎస్సీ ఎస్టీల వాటాను కూడా అనుభవిస్తామనడం ఏ మేరకు సమంజసం అన్నారు.. ఇకపై అగ్రవర్ణాల వాటా అగ్రవర్ణాలు., అట్టడుగు వర్గాల వాటా అట్టడుగు వర్గాలు అనుభవించేలా సామాజిక న్యాయాన్ని సాధిస్తామన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఉపకరించే విధంగా తమిళనాడు తరహాలో రాష్ట్రంలో ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ల అమలును రద్దు చేయాలని కోరారు.. బీసీలు సమర్థమైన నాయకులను తయారు చేసుకోకపోవడం, నిర్ణయాలు జరిగే అసెంబ్లీ పార్లమెంటులలో ఈ వర్గాలు లేకపోవడం వల్లనే ఇటువంటి దారుణాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ ,బొమ్మగాని ధర్మభిక్షంల స్ఫూర్తితో నల్లగొండలో బీసీల నాయకత్వాన్ని బలోపేతంచేస్తామన్నారు..యువత,మహిళలు రాజకీయాల్లోకి రానంతవరకు ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగుతాయని తెలిపారు.. ఈ పరిస్థితులను



అధిగ మించేలా ఇప్పటికే క్షేత్రస్థాయిలో బీసీల నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ అన్ని జిల్లాలలో నాయకత్వ నిర్మాణాన్ని చేపట్టామని,యువ నాయకులను, మహిళలన ుప్రోత్సహిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో వారిని పోటీకి దింపనున్నామన్నారు. ఎటువంటి ప్రాతిపదిక లేకుండా అశాస్త్రీయంగా, అన్యాయంగా పార్లమెంటులో అగ్రవర్ణ ఆధిపత్య పార్టీల ఆమోదంతో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు దొడ్డిదారిన పార్లముంటులో ప్రవేశించాయని బహుజన ముక్తి పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు దాసు రామ్ నాయక్ పేర్కొన్నారు.103వ రాజ్యాంగ సవరణ ద్వారా 2019లో ప్రవేశపెట్టిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ద్వారా నేడు అట్టడుగు వర్గాలకు విద్య ఉద్యోగ అవకాశాలు అందక యువత నైరాశంలోకి నెట్టబడి పరిస్థితులు దయనీయంగా మారాయన్నారు.8 లక్షల పైబడిన సంపాదన ఉన్న బీసీ వర్గాలను క్రిమి లేయర్ గా అభివర్ణిస్తు వారిని రిజర్వేషన్లకు దూరం చేస్తూ 8 లక్షల సంపాదన ఉన్న అగ్రవర్ణ విద్యార్థులను మాత్రం కేంద్ర ప్రభుత్వం పేదవారుగా పరిగణించడం ఏ మేరకు సమంజసం అని జెల్ల మార్కండేయ ప్రశ్నించారు .. బీసీల ఓట్లను బయటకు పోకుండా కట్టడిచేసేలా వ్యూహాలను రచిస్తామన్నారు ..ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ముఖ్య నాయకులు నూనె వెంకటస్వామి తండు సైదులు గౌడ్, రఫీ,పంతులు మధుబాబు, పున్న పవన్ కుమార్, మారంశీను, దాశరాజు జయరాజు, బీసీ రాజ్యాధికార సమితి గౌరవ అధ్యక్షులు దొంత ఆనందం, యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ మడత కిశోర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ భారత మురళీధర్, మహిళా నాయకులు భండారి పద్మావతి,అచ్చ నాగమణి, జంగోని స్వరూప, కుమార్ గౌడ్ ,పెద్దగాని కుమార్ స్వామి యాదవ్, గంజి నాగరాజు, రమేష్, శంకర్, పవన్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ కమిటీలతో పారదర్శక పాలన: కె ఎల్ ఆర్

### మహేశ్వరం నియోజకవర్గంలో గూడు లేని పేదలు ఉండొద్దు.

మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ డిసెంబర్ 14 : ఇందిరమ్మ కమిటీలతో పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందించేందుకు వారధులుగా పని చేస్తారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ప్రజాపాలనలో ఇచ్చిన అర్జీల ఆధారంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించి రూ.5లక్షల వరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించనుందని కేఎల్ఆర్ తెలిపారు.మహేశ్వరం పట్టణంలో కాకి ఈశ్వర్ నివాసంలో కాంగ్రెస్ నాయకులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.ఇంటి స్థలం ఉన్న విడతల వారిగా సర్కార్ సహాయం అందించేందుకు ఇందిరమ్మ కమిటీలు కృషి చేస్తాయన్నారు కిచ్చెన్న. గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను పర్యవేక్షించేందుకు మండలాలు, డివిజన్ల వారిగా 5 నుంచి 8 మందిని స్పెషల్ అబ్జర్వర్లను పార్టీ నాయకులను నియమిస్తున్నట్లు లక్ష్మారెడ్డి తెలిపారు. ఇంటి స్థలం ఉన్న వారికి ఆర్థిక సహాయం.... ఇళ్లు, స్థలం లేని అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్స్ ఇస్తామని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు.మహేశ్వరం నియోజకవర్గంలో గూడు



లేని పేద, మధ్య తరగతి ప్రజలు స్థానిక ఇందిరమ్మ కమిటీలను సందర్శించాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రభుత్వం ఫోర్త్ సిటీ ప్రకటనతో మహేశ్వరం మండలంలో రియల్ భూమ్

### కలసపాటి డెవలపర్స్ వారి గ్రీన్ ఫీల్డ్స్ ఫామ్ లేఔట్ లో కేవలం 9.999/- ధరకే కస్టమర్లు సద్వినియోగం చేసుకోవాలి

### భ్రమరాంబిక ప్రాపర్టీస్ అధినేత బండారు మణిదీప్

మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ఫోర్త్ సిటీ ప్రకటనతో మహేశ్వరం మండలంలో రియల్ ఎస్టేట్ జోరు కొనసాగుతుందన్నారు బండారు మనుదీప్ మహేశ్వరం మండలంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, భూమిపైన ఇన్వెస్ట్ చేయడానికి ఎవరిని అడిగిన మహేశ్వరం మండలం లోనే ఇన్వెస్ట్ చేయాలని ప్రతి ఒక్కరు తెలుపుతున్నారని అన్నారు, విప్రో ఎలక్ట్రానిక్ సేజ్, సిడ్నీ బ్యాటరీస్, మలబార్ గోల్డ్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ, సంతూర్ సోప్ కంపెనీ, అతి సమీపంలో ఉండడంతో ఇక్కడ ఇక్కడ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుండడంతో ఇన్వెస్టర్లంతా మహేశ్వరం మండల వైపై చూస్తున్నారని అన్నారు, శ్రీశైలం హైవేకి కొత్తూరు హైవేకి నడుమ ఉండడం, శ్రీశైలం హైవే నుంచి తిమ్మాపూర్ వరకు 200 ఫీట్ల రోడ్లు నిర్మాణాలు చేపట్టడం, త్రిబుల్ ఆర్ సమీపంలో ఉండడం కలసపాటి డెవలపర్స్ వారి గ్రీన్ ఫీల్డ్స్ ఫామ్ లేఔట్ లో 9.999/- తక్కువ ధరకే కస్టమర్లకు అందించడం తో కస్టమర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్థికంగా బలపడాలని అన్నారు. మహేశ్వరం పట్టణ కేంద్రంలో( వై టి డి ఏ ) లేఔట్ లో ప్లాట్ కొంటే 200 గజాలకు 56 లక్షలు అవుతున్నాయని ఫామ్ లేఔట్ లో 242 గజాలతో 2 గుంటల భూమి కేవలం 24 లక్షల కే వస్తుందని, ఫ్రూట్స్ ప్లాంటేషన్ తో కలసపాటి డెవలపర్స్ వారు అందివ్వడంతో కస్టమర్లు ఇంట్రెస్ట్ చెబుతున్నారని అన్నారు బండారు మణిదీప్

## విద్యార్థులు ఎటువంటి మానసిక ఒత్తిడిలకు గురికాకుండా గ్రూప్ 2 పరీక్షల్లో పాల్గొనాలి

### రంగారెడ్డి జిల్లా ప్రైవేట్ డిగ్రీ కళాశాల కమిటీ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

తెలంగాణలో ఆదివారం, సోమవారం గ్రూప్ 2 పరీక్ష నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారన్నారు. డిసెంబర్ 15. 16 తేదీలలో రెండు రోజుల పాటు నాలుగు పేపర్లు ఎగ్జామ్ జరగనుందని తెలిపారు, ఆదివారం పేపర్ -1 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు... పేపర్-2 మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5-30 నిమిషాల వరకు జరుగుతుందని తెలిపారు, రెండవ రోజు పరీక్ష డిసెంబర్ 16 సోమవారం పేపర్- 3 ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:30 వరకు పేపర్- 4 మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5- 30 నిమిషాల వరకు జరుగుతుందన్నారు, ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ 2 విద్యార్థులు ఇలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా పరీక్షల్లో పాల్గొనాలని, మీ లక్ష్యం చేరుకోవాలని తెలిపారు విద్యావేత్త రాపర్తి సురేష్ గౌడ్



## ఏక రీతి డైట్ మెనూ,కాస్మోటిక్ చార్జీల,పెంపుదల పట్ల హర్షం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 14తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఏక రీతి డైట్ మెనూ,కాస్మోటిక్ చార్జీల, పెంపుదలను పురస్కరించుకొని తేది 14.12.2024 శనివారం రోజున మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల సింగారావుపేట యందు వైభవంగా ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిప్యూటీ తహసిల్దార్ గణేష్ నూతన డైట్ మెనూనూ ప్రారంభించి విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం చేస్తున్న కృషిని తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి జీ. స్వప్న కుమారి మాట్లాడుతూ డైట్ చార్జీల పెంపుదల పట్ల హర్షం వ్యక్తం చేశారు. డిప్యూటీ వార్డెన్ సిహెచ్. కృపా సాగర్ మాట్లాడుతూ నూతన మెనూ ప్రకారమే విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు. డిప్యూటీ తాసిల్దార్ అందరితో కలిసి సామూహిక భోజనం చేశారు.

# గిరిజన గురుకుల కళాశాలలో విద్యార్థులతో భోజనం చేసిన డీఎస్పీ గిరిబాబు

## గిరిజన కళాశాల లో డైట్ చార్జీల కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్పీ

దేవరకొండ డిసెంబర్ 14 వార్త మిర్రర్ ప్రభుత్వ గురుకులాలలో చదువుకునే విద్యార్థులు మానసిక ధైర్యం కోల్పోకుండా వారు అనుకున్న లక్ష్యాలను దిశగా చదువు ఉండాలని దేవరకొండ డీఎస్పీ గిరిబాబు అన్నారు. దేవరకొండ పట్టణంలో శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ, బీసీ గురుకులాల్లో 40% పెంచిన డైట్ చార్జీల ప్రారంభోత్సవ కార్యక్రమం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలుర కళాశాల వసతి గృహానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ డివిజన్ డీఎస్పీ గిరిబాబు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వసతి గృహాన్ని డార్మెటరీ వంటగది తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల ఆహార విషయంలో ఆలోచించి విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారాన్ని అందించాలన్న సదుద్దేశంతో డైట్ చార్జీలను పెంచడం జరిగిందని వారన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు. ప్రభుత్వ వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులు విద్యా పట్ల నిర్లక్ష్యం చేయకుండా వారి లక్ష్యం దిశగా పయనించాలని వారు తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాలలో



చదువుకున్నవారే ప్రస్తుతం ఉన్నతాధికారులుగా విధులు నిర్వర్తిస్తున్నా రని వారన్నారు. ప్రస్తుతం విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు బానిసలయ్యారని వాటికి దూరంగా ఉండి వాటిని చదువుకొరకే ఉపయోగించే విధంగా విద్యార్థులు ఉండాలని వారు విద్యార్థులకు సూచించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దేవరకొండ డీఎస్పీ గిరిబాబు ను వసతిగృహం హాస్టల్ వార్డెన్ సైదులు శాలువాతో సత్కరించారు. వసతి గృహంలో విద్యార్థులతో కలిసి డిఎస్పి హాస్టల్ వార్డెన్ కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు లచ్చిరాం రమేష్ గోపి కస్నా నాయక్ ఆర్.రమేష్ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు వసతి గృహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారం అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం.

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 14

విద్య, వైద్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం రోజున చౌటుప్పల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ గురుకుల బాలికల పాఠశాలలో డైట్ చార్జీల పెంపు ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు. తనంతరం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మెస్ చార్జీల పెంపు అనేది ఎప్పటినుండో ఉన్న డిమాండ్సీ సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారం అందించానే ఉద్దేశ్యంతో మెస్ కాస్మోటిక్ చార్జీలు 40% శాతానికి పెంచడం అదేవిధంగా సన్నబియ్యం అందించడం ద్వారా పిల్లలు హర్షిస్తున్నారని అన్నారు.మునుగోడు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మెస్ ఛార్జ్ ల పెంపు చేయడం ఆనందకరం అని,పిల్లలకు ఆహారం చాలా ప్రాధాన్యం అయిందని వారికీ నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలన్నారు.పిల్లల నైపుణ్యాన్ని గుర్తించి వారికీ ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని టీచర్లకు సూచించారు.విద్యావిధానంలో అత్యంత ముఖ్యమైనది 1వ తరగతి నుండి 12వ తరగతి వరకు ఇచ్చే శిక్షణ అని అన్నారు.వారి



భవిష్యత్ తీర్చే బాధ్యత ఉపాధ్యాయుల మీద ఉందని గుర్తుచేశారు.పిల్లలకు విద్య పై అవగాహనా కల్పిస్తూ క్రమశిక్షణతో ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, మునుగోడు సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మొదు గల రమేష్ గౌడ్, ఎండి హన్ను బాయ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## ఉప్పుమడుగు కెజిబివి పాఠశాలలో దుప్పట్లు పంపిణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 14జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయము, ఉప్పుమడుగు (కేజీబీవీ) పాఠశాలలో చదువుతున్న విద్యార్జనులకు ప్రభుత్వం సరఫరా చేసిన దుప్పట్లను రాయికల్ తహిసల్దార్ ఖయ్యుం, మండల విద్యాధికారి రాఘవులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్. శోభారాణి, సిబ్బంది తో కలిసి పంపిణి చేయడం జరిగింది.



## మినీ గురుకుల పాఠశాలలో నూతన మెనూ ప్రారంభం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 14

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఓడ్డే లింగాపూర్ గ్రామంలో గల మినీ గురుకుల పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతన మెనూ ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క మెనూ ప్రారంభ బాధ్యులుగా మండల తాహశీల్దారు ఖయ్యూం, వ్యవహరిస్తూ ప్రారంభించడం జరిగింది. గత ఏడు సంవత్సరాల తర్వాత ఆహారం కోసం 22 రూపాయలు ఒక్కరికి ఉన్న దానిని 44 గా పెంచడం జరిగింది. అలాగే కాస్మోటిక్ కోసం ఇచ్చేటువంటి 55 రూపాయలను 175 రూపాయలు పెంచడం జరిగింది. ఏ దేశంలో ఈ స్థాయి రాష్ట్రంలో ఉన్న ప్రతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హాస్టల్కు ఓకే పద్ధతి విధానాన్ని అమలు చేసి ప్రారంభాన్ని ఒక పండుగ వాతావరణంగా జరపడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి పిల్లలు మరియు వారి యొక్క తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో పాఠశాల వార్డెన్ హెచ్ ఎం శ్రీలత, ఆర్ఐ పద్మ అయ్య, పి ఆర్ ఏ ప్రసాద్, తాజా మాజీ సర్పంచ్ పాలకుర్తి రవి, పంచాయతీ సెక్రటరీ గ్రామ పెద్దలు డిఎస్ గౌడ్ శంకర్ నాయక్, తిరుపతి నాయక్, నరేందర్ నాయక్, గంగాధర్ నాయక్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించారు. అనంతరం పిల్లల నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. అధికారులు పిల్లలతో కూర్చొని భోజనం చేశారు.



## ఇందిరమ్మ ఇళ్లు దరఖాస్తుల పరిశీలన

### - ఊర్కొండ మండల ఎంపీడీవో.. కృష్ణయ్య

కల్వకుర్తి ఊర్కొండ డిసెంబర్ 13 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తుల సర్వే పరిశీలన నిమిత్తం ఊర్కొండపేట, జాకినాలపల్లి, ఇప్పపహాడ్ గ్రామాలను ఎంపీడీవో కృష్ణయ్య సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఊర్కొండ మండల ఎంపీడీవో మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయుటకు అన్ని గ్రామాల్లో సర్వే చేయాలని ఒక్క దరఖాస్తుని కూడా వదలకుండా ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా సర్వే చేయాలని అధికారులకు,సూపర్ వైజర్లకు సూచనలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ నాయక్, కార్యదర్శి ఇబ్రహీం, ముస్తఫా పంచాయతీ కార్యదర్శులు, నరేందర్,జూ. అ.అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన ప్రత్యేక వసతి గృహంలో కామన్ డైట్ మెనూ ప్రారంభం

దేవరకొండ డిసెంబర్ 14 వార్త మిర్రర్ :


దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ప్రత్యేక వసతిగృహంలో శనివారం నాడు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కామన్ డైట్ మెనూ కార్యక్రమం ప్రత్యేక అధికారి ఏపీవో రామచంద్రం, హాస్టల్ వార్డెన్ పూల్యా నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారి వసతి గృహాన్ని పరిశీలించి ప్రభుత్వం కాస్ఫోటిక్ ఛార్జీలు, డైట్ చార్జీలు విద్యార్థులకు సరిపడా పెంచినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, మెనూ అమలు విధానంలో నిర్లక్ష్యం పాటించవద్దని సూచించారు. అనంతరం విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రుల పాటు కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు హాస్టల్ వార్డెన్ పూల్యా నాయక్ వార్డు కౌన్సిలర్ నేతల శ్రీను ట్యూషన్ మాస్టారు రామకృష్ణ కాళిక్ అన్వర్ హుస్సేన్ రజాక్ అంకుల్ శివ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## గిరిజన హాస్టల్లో డైట్ మెస్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ వేడుకలు

దేవరకొండ డిసెంబర్ 14 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలు గురుకులాలలో కామన్ డైట్ చార్జీల పెంపు ఒక చారిత్రాత్మకమని స్పెషల్ ఆఫీసర్ ఎంపిఓ నీలిమ అన్నారు శనివారం స్థానిక గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో కళాశాల హాస్టల్ లో డైట్ మిస్ చార్జీల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పంచాయతీరాజ్ డి.ఇ .బి. లింగారెడ్డి తో కలిసి మెనూ చాటును ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురుకులాలు ఆశ్రమ పాఠశాలలో మెరుగైన భోజనాన్ని పౌష్టికాహారాన్ని అందించడం కోసం 40 శాతం మిస్ చార్జీలను పెంచడం విద్యార్థినీ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ శేఖర్ రెడ్డి హెచ్ఎం పద్మ ప్రతాప్ నగర్ మాజీ సర్పంచ్ జరుపుల లక్ష్మి, ఉపాధ్యాయులు కవిత ఎన్ .మమత కవిత టీ మమతా ఎస్ కవిత షమీనా స్వాతి పద్మ రాజేశ్వరి విజయలక్ష్మి విజయ్ కుమారి పద్మ కవిత సరిత విద్యార్థినీ విద్యార్థులు విద్యార్థినీల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తలకు అండగా కాంగ్రేస్ నాయకులు

వార్తా మిర్రర్ మోత్కూరు డిసెంబర్ 14మోత్కూర్ మున్సిపాలిటీగాంధీనగర్ కాలనీ లో కాంగ్రేస్ పార్టీ కార్యకర్త కూరేళ్ల కృష్ణ తండ్రి కూరేళ్ల ఎల్లయ్య ఇటీవల అనారోగ్యం తో మరణించగా ఆ కుటుంబానికి జిల్లా కాంగ్రేస్ నాయకుడు పైళ్ల సోమిరెడ్డి సహకారంతో యూత్ కాంగ్రేస్ మండల మాజీ అధ్యక్షుడు మెంట నగేష్ గారు 50 కిలోల రెండు రైస్ బ్యాగులను వారి కుటుంబానికి అందించారు..... అదే కాలనీకిచెందిన కూరేళ్ల రజిత ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆ కుటుంబ సభ్యుడు పెయింటర్ శ్రీను గారికి ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమాలలో జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ కూరేళ్ల శ్రీరాములు,టౌన్ కాంగ్రేస్ నాయకుడు కారుపోతుల వెంకన్న,12 వార్డ్ అధ్యక్షుడు మెంట నర్సింహ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మెంట సురేష్, కూరేళ్ల నరేష్, కూరెళ్ల పర్వతాలు కూరేళ్ల రాములు,మెంట యాదగిరి,%ా% నర్సింహ తదితరులు పాల్గొన్నారు...

## తెలంగాణ కల్లుగీత కార్మిక సమస్యలు పరిష్కరించాలి

### తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్

నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)



తెలంగాణ రాష్ట్రంలోని కల్లు గీత వృత్తి కార్మికులు ప్రమాదంలో ఉన్నారని ప్రమాద నివారణకు ప్రభుత్వం ఇచ్చిన సేఫ్టీ కిట్టులు 10వేలు మాత్రమే పంపిణి చేశారని. తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ అన్నారు. వార్త మిర్రర్ ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గీత కార్మికుల బహిరంగ సభలో గీత కార్మికులకు పెండింగ్ లో ఉన్న 7 కోట్ల 90లక్షల రుపాయలను ఎక్స్ గ్రేసియాను విడుదల చేస్తానని చెప్పడం చాలా సంతోషం అన్నారు.నెక్లస్ రోడ్ లోనినీరా కేఫ్ నందనంలోని నీరా ప్రాజెక్టును స్వాదీనం చేసుకొని వాటిని టాడి కార్పొరేషన్ ద్వారా నిధులను కెటాయించి కల్లు గీతా కార్మికులకు కార్పోరేషన్ను ఏర్పాటు చేసి దానికి సభ్యులను నియమించి కార్పొరేషన్ ద్వారా గీత కార్మికుల సమస్యలు పరిష్కరించవలసినది కోరారు.దీని తద్వారా గీతా కార్మికుల ఉపాధి మెరుగుపరుస్తుందని అన్నారు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్




## దేవరకొండ బీసీ వసతి గృహంలో డైట్ మెనూ వేడుకలు

### సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థిని తల్లిదండ్రులు

దేవరకొండ డిసెంబర్ 14 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బీసీ కళాశాల బాలికల వసతి గృహంలో శనివారం నాడు డైట్ చార్జీలు పెంచిన సందర్భంగా వసతి గృహంలో విద్యార్థినిలు తెలంగాణ సాంప్రదాయ రంగుల ముగ్గులతో వసతిగృహాన్ని అలంకరించారు. తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా పచ్చ తోరణాలు రంగవల్లులతో సర్వాంగ సుందరంగా వసతిగృహాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వసతి గృహం లో విద్యార్థినులు డాన్సులతో ఆటలతో ఆడి పాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యార్థులను తల్లిదండ్రులు హాజరై విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహం విద్యార్థినిలు వారి తల్లిదండ్రులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకై ప్రజా పాలన ముందడుగు.

### 40% శాతం డైట్ చార్జీలను పెంచడం హర్షణీయం - ఉప్పల లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)



తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకై అత్యంత ప్రాధాన్యత ఇచ్చి మరో ముందడుగు వేసిందని అన్నారు 40% శాతం డైట్ చార్జీలను పెంచడం పెద్ద మొత్తంలో ఎప్పుడూ ఏ ప్రభుత్వం పెంచలేదని అన్నారు, కామన్ మెనూ ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించాలని ప్రభుత్వం ప్రకటన హర్షణీయమని అన్నారు, ఉప్పల లింగస్వామి గతంలో సరైన వంట సామాగ్రి లేక వంట ఏజెన్సీను వంట మనుషులకు ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం 40% శాతం డైట్ చార్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చ, డైట్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

## సెన్సార్ బోర్డు మెంబెర్ గా భవాని

మందమర్రి డిసెంబర్ 14: వార్త మిర్రర్ ప్రతినిధి



రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు అయిన సెన్సార్ బోర్డు సభ్యురాలిగా అదిలాబాద్ పట్టణానికి చెందిన సామాజిక సేవా సంస్థ గౌరవ అధ్యక్షురాలు కళ్లెపు భవాని సభ్యురాలిగా నియమితులయ్యారు. గత దశాబ్ద కాలంగా రాష్ట్రంలో మహిళలు, బాలల హక్కుల పై చైతన్య పరుస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు సామజిక సేవ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ రంగంలో భవాని ముందున్నారు. ఈ సందర్భంగా కళ్లెపు భవాని శనివారం మీడియాతో మాట్లాడుతూ తన నియామకం పట్ల మినిస్టరి ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ క్యాస్టింగ్ తోపాటుగా కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సినిమాటోగ్రఫీ చట్టాలను పాటిస్తూ విధులు నిర్వహిస్తానని స్పష్టం చేశారు. కమిటీ సభ్యుల పదవి కాలపరిమితి రెండేళ్ల పాటు కొనసాగుతోందని ఉత్తర్వులు విడుదల చేశారు. ప్రతి ఎగ్జామింగ్ కమిటీలో ఉన్నత స్థాయి అధికారి తోపాటు నలుగురు సభ్యులు ఉండగా వారిలో ఇద్దరు మహిళలు తప్పనిసరి అయితే సామాజిక సేవికురాలు కళ్లెపు భవాని బోర్డు మెంబెర్ కావడం పట్ల తెలుగు రాష్ట్రాల మహిళలు, చిన్నారులు స్వచ్ఛంద సేవా సంస్థలు హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లా గ్రంధాలయ పరిషత్ చైర్మన్ ను కలిసిన అందె నరేష్ యాదవ్

సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 14:( వార్త మిర్రర్ )



యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవాయిస్ ను సంస్థాన్ నారాయణపురం యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు అందె నరేష్ యాదవ్ కలిసి జిల్లా గ్రంథాలయ చైర్మన్గా నూతనంగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ త్వరలో అన్ని మండలాలను సందర్శించి గ్రంథాలయాలను పరిశీలిస్తానని అన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.



## టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావుని

### కలసిన రాయికల్ యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 14

జగిత్యాల జిల్లా రాయికల్ మండల్ యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ వారు టీపీసీసీ డెలిగేట్ కాంగ్రెస్ నాయకులు సుజిత్ రావుని మెట్పల్లిలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు.. ఇట్టి కార్యక్రమంలో రాయికల్ మండల్ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు అబ్దుల్ మసూద్, జక్కుల సాగర్, గుమ్మడి సంతోష్, మండల్ జనరల్ సెక్రటరీ మహేష్, సుధాకర్, ప్రవళిక జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాకేష్ నాయక్, జిల్లా జనరల్ సెక్రటరీ మహమ్మద్ షాకీర్, బొడ్డు గంగాధర్, అసెంబ్లీ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ గా భాపుర రాజీవ్, అసెంబ్లీ జనరల్ సెక్రటరీ బోధసు జలపతి, జాఫర్ ఇమ్రాన్ ఆసిం తదితరులు పాల్గొన్నారు.